## ఈ వారం శృంగారకథ

# ది బాస్

దీ బాస్!

ఆ పేరు వినగానే యాభై సంవత్సరాల వ్యక్తి, గంభీరమైన చూపు, నోట్లో పైపు... గుర్తొస్తాయి. అందేంటోగానీ పాతికేళ్ళయినా నిండని యువకుడ్ని సాధారణంగా ఆ స్థానంలో ఊహించుకోలేము!

యమున కూడా జె అండ్ జె సింథటిక్స్ లిమిటెడ్‌లో చేరినపుడు అలాగే అనుకుంది. దానికి తగ్గట్టు ఆమెని జనరల్ మేనేజర్ దగ్గర స్టెనోగా అపాయింట్ చేశారు. జనరల్ మేనేజర్ ఎస్.కె. భండారీకి అరవై ఏళ్ళపైనే వయసు. తన పద్దెనిమిదవ ఏట కాజువల్ లేబర్‌గా ఆ కంపెనీలో చేరి, అంతకాలం బట్టి అదే కంపెనీలో మేనేజ్‌మెంట్‌కి విశ్వాసంగా ఉంటూ, చివరికి జి.ఎమ్. అయ్యాడు. వయస్సుతోపాటు చాదస్తం కూడా ఎక్కువ. ప్రతీ పని పదిసార్లు చెప్పేవాడు. యమునకి జాయిన్ అయిన నెలకే ఈ బాస్ అంటే బోర్ కొట్టేసింది. మూడు నెలలకి జాబ్ అంటే విరక్తి కలగ సాగింది. ఇలా కొన్నాళ్ళుంటే ఇంకా ఏమయ్యేదో కానీ ఆమెని సడెన్‌గా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్— దగ్గరికి స్టెనోగా మార్చారు.

ఆ మాట వినగానే యమున తన చెవుల్ని తను నమ్మలేక పోయింది. ఆమె అంతకు ముందు జి.వి.పి.ని చూసి ఉంది. అతనికి నిండా పాతికేళ్ళ ఉండవు. గ్రూప్ మేనేజింగ్ ఛైర్మన్ కొడుకు కావడం వల్ల, అమెరికన్ యూనివర్సిటీలో యం.బి.ఏ. చెయ్యడం వల్ల ఈజీగా జి.వి.పి. అయిపోయాడు. అతనికి స్టెనో కావడమంటే మాటలు కాదు. అదీ కాకుండా కంపెనీ లో జాయిన్ అయిన మూడు నెలల్లో— నిజంగా గొప్ప ఎఛీవ్‌మెంట్. యమున ఎక్సయిట్‌మెంట్‌తో థ్రిల్ అయిపోయింది!

ఇక్కడ యమున గురించి కొద్దిగా చెప్పుకోవాలి. మిడిల్ క్లాస్ ఫామిలీలోంచి వచ్చిందామె. తండ్రి ఓ గవర్నమెంట్ ఆఫీసులో ఎల్డీసీ. ఇంట్లో చివరిది కాబట్టి కొద్దిగా గారాబంగా పెరిగింది. అన్నయ్యలిద్దరికీ పెళ్ళిళ్ళు అయ్యి తమ తమ సంసారాలని లాక్కోవడానికే వాళ్ళ రెక్కలకష్టం సరిపోవటం లేదు. తండ్రి అయిష్టంగానే— కూతురి 'నిరహార దీక్షలు' భరించే లేక— ఆమెని డిగ్రీవరకూ చదివించాడు. డిగ్రీతోపాటు టైప్, షార్ట్‌హాండ్ నేర్చుకుంది. డిగ్రీ కాగానే ఖాళీగా ఉండటమెందుకని జె అండ్ జెలో చేరింది. 'పిల్లకి పెళ్ళి' అని ఆమె తల్లి రోజుకోసారి గానం చేస్తూనే వుంది.

పెళ్ళి పట్ల యమునకి కొన్ని 'స్థిరమైన' నమ్మకాలున్నాయి. అభిరుచులున్నాయి. అన్ని 'స్థిరమైన' నమ్మకాలూ మంచివి అయి ఉండనవసరం లేదు. యమున కున్నవి కూడా అలాంటివే! తన అందం పట్ల ఆమెకి అపరిమితమైన విశ్వాసం ఉండేది. రంభా ఊర్వశులు తన ముందు దిగదుడుపు అని ఆమెకి చాలాసార్లు అనిపించేది. అద్దం కూడా ఆమెకి అదే చెప్పేది. (అదేం చిత్రమో, అద్దం అందరికీ అలాగే చెపుతుంది!) తన అందం చూసి, ఓ అందాల రాజకుమారుడు తనని ప్రేమించి, 'కీలుగుఱ్ఱం' మీద తనని తిప్పుతాడని ఆమె ప్రగాఢ విశ్వాసం. అదీ కాకుండా చదువులో కొద్దిగా చురుకుగా ఉండేది. ఇంకేముంది? 'శకుంతలాదేవి' కున్నంత జ్ఞానం తనకుందని ఆమె అభిప్రాయం. తన తెలివితేటలు తనకున్న ఎడిషనల్ ఎస్సెట్స్ అని ఆమె నమ్మకం!

అలాంటి మానసిక స్థితిలో ఉన్న ఆమెకి— ఆ ప్రమోషన్— ఏనుగెక్కినంత గర్వాన్ని కలగ చేసింది. అంతకు ముందు ఆమె గ్రూప్ జి.వి.పి.ని రెండు మూడుసార్లు మాత్రమే చూసింది. పేరు 'ప్రశాంత కులకర్ణి' అని తెలుసు. అంతేకాకుండా అతని గురించి, అతని పని తీరు గురించి కొలీగ్స్ చెప్పుకోగా విని ఉంది. అలాంటి అతని దగ్గర— తను స్టెనో అని తెలుసుకోగానే ఆమెకి ఆనందముతో మతిపోయింది. అందరూ తనని చూసి కుళ్ళుకోవడం చూసి ఆమెకి మరింత ఉత్సాహం వచ్చింది. తన వర్క్ చూసి, తన తెలివితేటలు చూసి— ఆఫ్‌కోర్స్, తన అందం చూసి— ప్రశాంత్ తనని ఏరి కోరి స్టెనోగా వేసుకున్నాడని ఆమె మనసావాచా నమ్మేసింది! అపుడెపుడో— ఒక సినిమాలో పదోవంతు సమయం పాటు అతను తనని చూసిన చూపుని ఆమె ఇంకా మరిచిపోలేదు! పాపం, 'ఆమె'కి తెలియని విషయమేమిటంటే— అప్పటివరకూ ప్రశాంత్ దగ్గర పని చేసే 'ఆవిడ'కి రోడ్ ఏక్సిడెంట్ అయిందనీ, ఆమె కోలుకోవాలంటే కనీసం ఆరు నెలలు పడుతుందనీ, అంతవరకు ఇంకోళ్ళని అపాయింట్ చేసుకోకుండా, తన దగ్గరున్న స్టెనోని జి.వి.పి. దగ్గరికి పంపి తను స్టెనో లేకుండానే ఎడ్జెస్ట్ అవుతానని జి.ఎమ్. చెప్పాడని!!

మొదటి రోజు అద్దం ముందు గంట (రోజూ కూర్చునే అరగంటకి ఇది అదనం!) కూర్చుని మేకప్ అయ్యి, ఉన్నంతలో మంచి పంజాబీ డ్రస్ కట్టుకుని, తడబడే అడుగులతో ఆఫీస్ చేరి, వణుకుతున్న కాళ్ళతో ప్రశాంత్ ఛాంబర్ చేరింది!

ఎం. శ్రీనివాసరావు

''గు... గుడ్మార్నింగ్, సార్!'' అంది.

ప్రశాంత్ తల ఎత్తి ఆమె వైపు ఒక్కక్షణం పాటు చూశాడు. ఆ ఒక్కక్షణంలోనే అతని కళ్ళలో తనపట్ల కనపడిన ఆరాధనా భావాన్ని యమున ఈజీగా పసిగెట్టయ్య గలిగింది.

''టేక్ ది లెటర్స్ ఫస్ట్... టుది మేనేజర్, యూకోబ్యాంక్, బొంబాయ్, సబ్జెక్ట్ రిక్వెస్ట్ గ్రాంట్ ఆఫ్ లోన్— రిగార్డింగ్. రిఫరెన్స్ యవర్ లెటర్స్ డేటెడ్...''

యమున యాంత్రికంగా నోట్ వేసుకుంటోంది. ఆమెకి చాలా ఆశాభంగమయింది. తనతో చాలా మాట్లాడతాడనుకుంది. కనీసం 'సో, యూ ఆర్ మిస్ యమున... ఎ గుడ్ నేమ్!' అంటాడనుకుంది. కానీ అతను అవేవీ చెయ్యలేదు. అంతలోనే ఆమెలోని 'శకుంతలా దేవి' ఆమెని ఓదార్చింది. బిజినెస్ అవర్స్‌లో



బిజినెస్,వర్క్ ఈజ్ గాడ్స్...నోఫార్మాలటీస్. అందుకే ఇంత చిన్న వయస్సులోనే అంత పెద్ద కంపెనీకి ది బాస్ కాగలిగాడు అని తనని తనే సరిపెట్టుకుంది.

వారం గడిచింది. ఈ వారంలో యమున ప్రశాంత్‌ని అన్ని క్షణాల్లోనూ అబ్జర్వ్ వేసింది. ఒక యాంగిల్‌లో సచిన్ తెండూల్కర్ అమాయకత్వం తేతదనం, మరో యాంగిల్‌లో సల్మాన్‌ఖాన్, అమీర్‌ఖాన్‌ల రొమాంటిజం. ఇంకో యాంగిల్‌లో అనిల్ కపూర్ సన్నీడియాల్‌లోని యాక్షన్. రూపంలో కమలహాసన్, స్టయిల్‌లో చిరంజీవి, వర్క్‌లో నాగార్జున, సీరియస్‌నెస్‌లో రాజశేఖర్; నవ్వడంలో బాలకృష్ణ... ఇలా ఎందరో అతనిలో కనపడ్డారు! ఎట్ ది సేమ్ టైమ్ అతను హిందీ హీరో అయితే తనని శ్రీదేవిలాగా; తెలుగు హీరో అయితే విజయ శాంతి లాగానో, దివ్యభారతి లాగానో ఎన్నోసార్లు ఊహించుకుంది!

''రేపు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఉంది. లేట్‌గా వెళ్ళడానికి ప్రిపేర్ అయిరండి!'' ప్రశాంత్ ఆమెతో చెప్పాడో రోజు హిందీలో.

అదే— అతను ఆమెతో మాట్లాడిన 'అన్ అఫీషియల్' మాట! దానికే యమున చాలా మురిసిపోయింది. ఆ మరుసటి రోజు— మొదటి రోజుకన్నా ఎక్కువగా తయారయ్యి ఆఫీస్‌కి వెళ్ళింది! బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కంపెనీ అఫైర్ గురించి, ఫ్యూచర్ గురించీ చర్చిస్తారు తప్ప తన డ్రెస్ గురించి చర్చించరని ఆమెకి తెలియదా అంటే తెలియదనే చెప్పాల్సి ఉంటుంది!

మీటింగ్ చాలాసేపు జరిగింది. మీటింగ్ జరుగుతూండగా— ప్రశాంత్ ఆమెని లోపలికి పిల్చాడు. ఆమె ఉబ్బి తబ్బిబయిపోయింది. 'షి హీజ్ మై పి.ఎస్. షి హేజ్ టు గెట్ హాఫ్ ఆఫ్ ది క్రెడిట్ ఐ యామ్ గెటింగ్!? అంటాడనుకుంది. కానీ అలా ఏం జరగలేదు. వెళ్ళిన వెంటనే ఓ లెటర్ చూపెట్టి ''వాటీజ్ దిస్?'' అన్నాడు కోపంగా. భయంగా దానిని అందుకుని చూసింది. తను టైప్ చేసిన లెటరే అది. పొరపాటున రెండో పేరాని మొదటి పేరాగాను, మొదటి పేరాను రెండోపేరాగాను టైప్ చేసేసింది. ''సారీ,సార్!''అంది గొణుకుతున్నట్లు. ''యు బెటర వర్క్ విత్ యువర్ బ్రెయిన్!'' అన్నాడు చిరాగ్గా. యమునకి తలతీసేసినట్లనిపించింది. వెళ్ళమన్నట్లుగా చెయ్యి ఊపాడు. కళ్ళలో గిర్రున తిరుగుతున్న కన్నీళ్ళని అదుముకుంటూ బయటకొచ్చి తన ఛెయిర్‌లో కూర్చుంది.

ప్రశాంత్... తన ప్రశాంత్... తనని అంతలా అవమానిస్తాడని ఆమె కలలో కూడా ఊహించలేదు. ఏమనుకుంటున్నాడు తన గురించి? యు బెటర్ వర్క్ విత్ యువర్ బ్రెయిన్ట! అంటే తను బుర్రలేకుండా పని చేస్తోందా? తనకేసి చూసే చూపులు తను గమనించలేదనుకుంటున్నాడులా ఉంది! పైగా పొమ్మని చెయ్యి ఊపడమొకటి! అతను ఎంత వి.పి అయితే మాత్రం... తన దగ్గర కూడా ఫోజుకొడితే ఎలా? మనిషిని చాలా మార్చాలి. ముఖ్యంగా కోపమొస్తే పట్టలేదు...

మీటింగ్ అయ్యేటప్పటికి రాత్రి పది అయింది. డైరక్టర్సందరూ ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు. ప్రశాంత్ కూడా వెళ్ళబోతూ ఆమెని చూసి, ''మీరింకా వెళ్ళలేదా?... పదండి, డ్రాప్ చేస్తాను'' అన్నాడు ఇంగ్లీషులో. యమున మొదట వెళ్ళ కూడదనుకుంది. అంతలోనే 'తన' ప్రశాంత్ మీద తనకి కోపమేమిటనుకుని అతని కారు ఎక్కింది. ఫారిన్ బెంజ్ కారది! అలాంటి కారు ఎక్కడం ఆమెకి అదే మొదటి సారి. కారులో అతను తనకి సారీ చెపుతాడని ఆమె ఆశ. నెమ్మదిగా డ్రైవ్ చేస్తూ, టేప్ ఆన్ చేసి, ''మీరు పంపిన ఆ లెటర్— నా క్లోజ్ ఫ్రెండ్ గుప్తాకికనుక సరిపోయింది. అదే మరొకరయితే ఏమయ్యేది?'' అన్నాడు. ''సారీ, సార్!'' అంది యమున అప్రయత్నంగానే. ''డోంట్ రిపీట్ దిస్ టైప్ ఆఫ్ మిస్టేక్స్!'' అన్నాడు. అంతలోనే కారు ఖైరతాబాద్ చేరింది. ''మా ఇల్లు ఇక్కడే. దిగుతాను సార్!'' అంది ఇంగ్లీషులో. కారు ఆపాడు యమున దిగింది. ''గుడ్ నైట్'' అనేసి వెళ్ళిపోయాడు.

''గుడ్‌నైట్'' అంటే ఏమిటి అర్థం?

'మంచి రాత్రి' అనా? లేక 'మంచి నిద్ర' అనా?

మొదటిది అయితే మాత్రం యమునకి ఆ రాత్రి నిజంగా గుడ్‌నైటే! ఎందుకంటే ఆ రాత్రి ఆమె కంటిమీదకి నిండుగా కునుకే రాలేదు. ఏవేవో ఆలోచనలు. ప్రశాంత్ తన వర్క్‌ని పొగుడుతున్నట్లు— తన అందానికి కాంప్లిమెంట్లు ఇస్తున్నట్లు— తన ప్రేమ కోసం ప్రాధేయపడుతునట్లు— తను జాలిగా కనికరించినట్లు — భూదేవంత అరుగు, ఆకాశమంత పందిరిగా తమ పెళ్ళి ఇంద్రభవనం లాంటి ఇంట్లో తమ శోభనం— యమున ఆ ఊహకే సిగ్గుల మొగ్గ అయింది. కలల కౌముది అక్కడతో ఆగలేదు. ఫైవ్‌స్టార్ ఇంట్లో తమ సంసారం—తన చీరకొంగు విడవని అతని చిలిపితనం— తండ్రికి తగ్గ తమ బాబు— అవును, 'బాబు'! చెప్పకుంటే 'బాబోయ్' అనిపించే ఎన్నో ఊహలు ఆమెని ఆ రాత్రి నిద్రకి దూరం చేశాయి.

రోజులు గడుస్తున్నాయి. ఇంట్లో తల్లి ఆమె పెళ్ళి పట్ల పోరు పెడుతూనే ఉంది. తండ్రికి కూడా 'గుండెల మీద కుంపటి'ని దించేసుకోవాలనిపించి యమున పెళ్ళి ప్రయత్నాలు ముమ్మరం చూశాడు. అది చూసి యమున తనలో తన నవ్వుకుంది. తన తల్లీ, తండ్రీ తన అదృష్టాన్ని కనపట్టలేకపోవడం ఆమెకి ఆశ్చర్యాన్ని కలగచేసింది! తను, ప్రశాంత్ పెళ్ళి చేసుకుంటామన్న సంగతి ఇంట్లో తెలిస్తే వాళ్ళందరూ ఎంతలా పొంగి పోతారో తలుచుకుంటే ఆమె మనస్సు ఉప్పొంగేది!

ఇలా ఉండగా యమున బర్త్‌డే వచ్చింది. అప్పటికే ప్రశాంత్ తనని ఆరాధిస్తున్నాడని ఆమెకి రూఢిగా తెలిసిపోయింది. తనని చూడగానే అతని కళ్ళల్లో కనపడే 'మెరుపు'ని ఆమె ఏనాడో కనిపెట్టేసింది. సిగ్గుపడి తనతో 'ప్రేమ' విషయం కదపలేకపోతున్నాడని తీర్మానించేసుకుంది. తను చొరవచెయ్యకపోతే 'ఆ అందమైన ముద్దపప్పు' ఎప్పటికీ ఆ విషయం తనతో చెప్పలేడనుకుంది. 'నన్ను ప్రేమిస్తున్నానని నువు చెపుతావనుకుని నేను— నువు చెపుతావనుకుని నేను' అని ఒక తాత, బామ్మగారు మాట్లాడుకునే కార్టూను గుర్తుకు తెచ్చుకుని భలేగా నవ్వుకుంది

తన బర్త్‌డే రోజుని తన జీవితంలోను, ప్రశాంత్ జీవితంలోను 'మెమెరబుల్ డే గా' మార్చుకోవాలనుకుంది! అనుకోవడమేటి, ఆచరణలో పెట్టింది. తలార స్నానం చేసి తెల్లపట్టు పరికిణీ, పట్టు బ్లవుజ్, తెలుపు మీద నల్ల డిజైన్ అంచు ఉన్న ఓణీ వేసుకుంది. ఆమె ఎపుడూ బస్‌లలో కన్వీనియంట్‌గా ఉంటాయని పైజామా, కమీదార్లనే ధరిస్తుంది. ఓణీలలో కొత్తగా కనపడుతోంది. 'చీరకట్టుకోక, ఇంకా ఓణీలేంటే' అని ఆమె తల్లి గొణుక్కుంది. యమున దానిని పట్టించుకోలేదు. ఆడవాళ్ళు మోడరన్ డ్రస్‌లకన్నా చీరల్లోను— చీరలకన్నా ఓణీల్లోను అందంగాను, సెక్సీగాను కనపడతారని ఆమె నమ్మకం. ఇది ఆమెకెలా తెలుసంటే — ఈ మధ్యే ఓ కథలో చదివింది!

ఆమె అంచనా తప్పుకాలేదు!

ప్రశాంత్ ఆమెకేసి అలా చూస్తూ ఉండిపోయాడు.

అతని చూపులు పరికిణీకి, బ్లవుజ్‌కి మధ్యన సన్నగా, నున్నగా మెరుస్తున్న తన నడుము దగ్గర చిక్కుబడిపోవడం చూసి— సిగ్గు ముంచుకొచ్చి — వయ్యారంగా అక్కడ ఓణీని సర్దుకుంది. అంతలోనే ప్రశాంతూ సర్దుకున్నాడు!

''ఇవాళ నా పుట్టినరోజు, సార్!'' అంది.

''మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే!''

అన్నాడు. అని కొంతసేపు ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చిన వాడిలా అడిగాడు.

''పార్టీ ఎక్కడ ఇస్తున్నారు?''

యమున అతను అంత 'చొరవ చేస్తాడని అనుకోలేదు. పర్లేదు ముద్దపప్పుకి మాట్లాడటం వచ్చు అనుకుంది. తమ తమ రంగాల్లో ప్రథమ స్థానంలో ఉండే వాళ్ళు, మిగతారంగాల్లో జీరోల్లాగా ఉండొచ్చని ఆమె ఈ మధ్య మరో నవలలో చదివింది. బిజినెస్‌లో హీరో లాగానూ, ఫాస్ట్‌గానూ ఉండే ప్రశాంత్, ప్రేమ విషయంలో

ఇటీవల బొంబాయిలో జరిగిన ఓ పార్టీకి బెంగాలీ తారలు రాఖీ, బీనా విడివిడిగా వచ్చారు.



కాసేపు కలిసి సరదాగా మాట్లాడుకున్నారు. ఆ తరువాత అవతలికెళ్ళి గుసగుసలాడుకున్నారు. తరువాత కలిసి వెళ్ళిపోయారు.

## విడిగా వచ్చారు ఒకటిగా వెళ్ళారు

పార్టీలో చాలామంది ఆ తరువాత గుసగుసలాడుకున్నది— వాళ్ళిద్దరూ ఏం మాట్లాడుకున్నారు? ఎందుకలా కలిసి వెళ్ళారు?— అన్న విషయాన్ని గురించే.

స్లోగా ఉండటం దీనికి చక్కటి ఉదాహరణ!

"మీ ఇష్టం, సార్!" అంది నెమ్మదిగా.

"వైనాట్ ఇన్ ఒబరాయ్?"

యమున తలూపింది. అక్కడ బిల్లు తన మూడు నెలల జీతం అంత ఉంటుందని ఆమెకి తెలుసు. అయినా 'తన' ప్రశాంత్ ప్రక్కనుండగా, 'బిల్' తనివ్వడమేంటి... అసహ్యంగా!

"లంచ్, డిన్నర్?" అని అడిగి అంతలోనే ఏదో గుర్తుకు వచ్చినట్లు "డిన్నర్‌కి ఎపాయింట్‌మెంట్ ఉంది. లంచ్, ఓ.కె!" అన్నాడు. యమున గాలిలో తేలుతున్నట్లుగా వచ్చి సీట్లో కూర్చుంది. ఆ ఆనందంలో టైమ్ తెలీలేదు. అటెండర్ వచ్చి "సార్, కారులో వెయిట్ చేస్తున్నాడు!" అని చెప్పాడు. యమున ఆఫీస్‌లో ఉన్న ఎంప్లాయిస్ అందరివంకా చూసింది. రేపట్నుంచీ—వీళ్ళందర్కీ తనూ బాసే! ఉత్సాహంగా వచ్చి కారులో కూర్చుంది. ప్రశాంత్ కారు స్టార్టు చేశాడు. "డ్రైవర్‌ని పెట్టుకోవచ్చుగా!" అంది యమున. ప్రశాంత్ మరుగ్గా చూశాడు. ఏం మాట్లాడలేదు. కారు ఒబరాయ్ చేరింది. యమున ఆ హోటల్‌ని బస్‌లోంచి చూడటమే తప్ప ఎప్పుడూ లోపలికి వెళ్ళలేదు. ప్రశాంత్‌తో కలిసి దర్జాగా అతనితో నడిచి వెళ్ళడం ఆమెకి ఎంతో ఆనందానిచ్చింది.

లోపలికి వెళ్ళగానే మరో లోకం లోకి వెళ్ళినట్లునిపించింది. ఆశ్చర్యాన్ని తొక్కిపట్టి ప్రశాంత్‌ని ఫాలో అయింది. ఇండియన్ రెస్టారెంట్‌లోకి వెళ్ళి హాట్‌డ్రింక్స్ ఆర్డర్ చేశాడు. పెళ్ళయ్యాక ఈ అలవాటు మాన్పించెయ్యాలి అనుకుంది. అతను తాగాడు. ఎవెవో యమున ఎపుడూ వినని పేర్లు ఆర్డర్ చేశాడు. అతను ఎలా తింటున్నాడో చూసి అలాగే తనూ తింది యమున. మొత్తానికి లంచ్ అయిందనిపించారు. బిల్ రాకపోవడము ఆశ్చర్యం కలిగించింది. ప్రశాంత్‌కి అక్కడ ఎకౌంట్ ఉందని ఆమెకి తెలియదు!

యాంత్రికంగా ప్రశాంత్‌ని అనుసరించింది అతను తనని తీసికెళ్ళింది డబుల్ సూట్ అని ఆమెకి చాలా సేపటికి గాని తెలియలేదు. అది మరీ ఇంద్రలోకంలా కనిపించింది యమునకి!

"కమాన్!"

అన్నాడు ప్రశాంత్.

యమునకి అర్థం కాలేదు. వింతగా అతని వంక చూసింది.

"డోంట్ వేస్ట్ టైమ్!"

యమునకి ఏం జరుగుతోందో తెలియలేదు. అతని చెయ్యి ఆమె నడుము మీద పడింది. పైకి ఎంతో స్మూత్‌గా కనిపించే అతని చెయ్యి రఫ్‌గా తగిలిందామెకి. తనని బిగికౌగిలిలోకి లాక్కోవడం అస్పష్టంగా తెలుస్తోంది. చేతులు ఎక్కడెక్కడో కదులుతున్నాయి. ఏ.సి. రూమ్‌లో శరీరాల్లో వేడి. అడ్డు చెప్పాలనిపించటంలేదు. ఏదో కావాలనిపిస్తోంది. ఆ ఏదో ఇవ్వడానికి హీరో అతనే! ఆమెని అలా కౌగిలిలో బంధించి ఆమె పెదవుల్ని అందుకున్నాడు. వళ్ళు జల్లుమంది యమునకి. వయస్సు తుళ్ళిపడింది. నరాలన్నీ జివ్వున లాగినట్లనిపించింది. మళ్ళీ కావాలనిపించింది. యమున కిదంతా కలలా ఉంది.

కొద్ది క్షణాలకే అతను లేచి బాత్‌రూమ్‌లోకెళ్ళి ఫ్రెష్ అప్ అయి వచ్చి, డ్రస్ వేసుకోసాగాడు.

"వెళ్ళాలా?" అంది.

ప్రశాంతేం మాట్లాడలేదు. బ్లాంకెట్ అడ్డుగా పెట్టుకుని లేచి అక్కడొకటి, ఇక్కడొకటిగా పడున్న తన బట్టల్ని తీసుకుని బాత్‌రూమ్‌లోకెళ్ళింది. అన్నీ నలిగిపోయి ఉన్నాయి. ప్రశాంత్ ఆత్రం గుర్తొచ్చి సిగ్గుపడింది. నెమ్మదిగా ఆ బట్టలన్నీ వేసుకుంది. చెదిరిన ముంగురుల్ని సవరించుకుని ఆమె బయటికొచ్చేసరికి.

"మరిచిపోయాను. ఇదిగో!" కోటులోంచి ఒక కవర్ తీసి ఇచ్చాడు.

"ఏమిటిది?" అడిగింది.

"చూడు"

చూసింది. ఆమె పేరున జె అండ్ జె కంపెనీకి సంబంధించిన వంద ఈక్విటీ షేర్లు ఎలాట్ చేస్తున్న లెటర్ అది! అది చూసి ఆమెకి ఆశ్చర్యం కలిగింది.

"ఎందుకిది?" అడిగింది.

"మార్కెట్‌లో ఒక్కొక్క షేరు మాట ఎనభై రూపాయలుంది. చిన్న గిఫ్ట్!"

యమునకి కళ్ళముందు ప్రపంచం అంతా గిర్రున తిరుగుతున్నట్లనిపించింది. ఏదో అదృశ్య శక్తి సాచి లాగి కొట్టినట్లనిపించింది. మొహంలో రక్తం అంతా ఇంకిపోయి, తెల్లగా పాలిపోయింది.

"అం....టే?"

"గిఫ్ట్. గిఫ్ట్ టు యువర్ వర్జినిటీ!" విసుగ్గా అన్నాడు ప్రశాంత్

అయిపోయింది. కలల సౌధం కుప్పకూలిపోయింది! దుఃఖము గుండెల్లోంచి తన్నుకొచ్చింది.

"డోంట్ యూ లవ్ మి?" హిస్టీరిగ్గా కీచుగా అరిచింది.

ఒక్కక్షణంపాటు ప్రశాంత్ ఆశ్చర్యపోయాడు. ఒక్కక్షణంపాటే. అంతలోనే తేరుకున్నాడు. తేరుకుని నవ్వాడు. బిగ్గరగా, తెరలు తెరలుగా, ఆ గది దద్దరిల్లేలా, కళ్ళలోంచి నీళ్ళు వచ్చేలా నవ్వాడు. నవ్వుతూ అన్నాడు.

"లవ్! నీకూ...నాకూ?...సిల్లీ! లవ్ అంటూ టైమ్ వేస్ట్ చేసుకునే ఫూల్‌లా కనపడుతున్నానా?"

యమున నిర్ఘాంతపోయి కట్రాటే అయింది.

"థాంక్యూ!... నువ్వు తర్వాత రా!" అనేసి వెళ్ళిపోయాడు.

యమున ఎప్పటికో తేరుకుని గుడ్ల నీరు కక్కుకుంటూ ఇల్లు చేరింది.

యమున ఆ తర్వాత ఆత్మహత్యే చేసుకుందో అన్నీ మరిచిపోయి ఏ సుబ్బారావునో పెళ్ళి చేసుకుందో మనకి అప్రస్తుతం! ●



అజయ్ దేవగన్‌కీ కరిష్మాకీ సంబంధాలున్నాయని అంతా చెప్పుకుంటున్నారు.

అయితే కరిష్మా మాత్రం— 'అలా ఎందుకు చెప్పుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు పైగా ఈ పుకార్లు విన్న తరువాత అజయ్ దేవగన్‌ని కలుసుకోవడానికి కూడా నాకు చాలా ఇబ్బందికరంగా వుంది.

## అలాంటిదేమీలేదు

షూటింగ్‌లో షాటు పూర్తి కాగానే మేమిద్దరం కనీసం కలిసి కూడా కూర్చుని మాట్లాడుకోము. చెరోవైపుకీ వెళతాం. అలా మమ్మల్ని గురించి ఇలా ఎందుకనుకుంటున్నారో అర్థం కావడంలేదు', అంటోంది.